R.No.M 3152. Estd. 1930

ఎలెక్షన్ సప్లిమెంటు

# జమీన్‌రైతు

THE ZAMIN RYOT

THE ANDHRA NATIONAL KISAN WEEKLY, NELLORE. (S. I.)

సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు.

| సంపుటం 17 సంచిక 11 సప్లిమెంటు 2 | మంగళవారం - 19-3-46 - నెల్లూరు. | వెల 0—1—0 |
|---|---|---|

## ఓటు బాణము

•సింహం•

'పరమభక్తులారా మనమందరమునుగూడి'

అను వరుసను పాడిరి.

కర్షక కార్మిక ప్రజలారా
మనమందరమునుగూడి
రైతు పాలిత ప్రజారాజ్యమును
సాధింతము చే సాగిరండయా ॥కర్ష॥
కాంగ్రెసు సంస్థండి
సంగ్రామమ్ము సల్పండి
ఓటుబాణమురా స్వేచ్ఛాకోటను
చీటుసిక చేపట్టగరాండి ॥కర్ష॥
శ్రమజీవులకే యింలో
శ్రీరామరక్ష కాంగ్రేసే
సేమముదప్పక సేమముగూర్చే
కాంగ్రెసు గెల్పుకు కదలండి ॥కర్ష॥
మూడురంగులజెండా యెద
ముదముగూరిచే జెండా
దేశమాని జైహింద్ జైయని
జైజైధ్వానముతో జయగీతికలతో ॥కర్ష॥
చిల్లరలో యంటూ
ఆదరిరండి కోరింగ్‌కూ
పసుపుపెట్టెలో చద్రతరముగ
పడవేయండి ఓటుటూ ॥కర్ష॥

కమ్యూనిస్టు సర్క్యులర్లు

కమ్యూనిస్టు లేఖలు

# 'గాంధీ చస్తే మాకేం'!

## గాంధీజీ బ్రిటిష్‌వారియేజంటట!

## కమ్యూనిస్టుల విపరీత ధోరణి

కమ్యూనిస్టుపార్టీ పుట్టిందిమొదలు గిట్టేవరకుగూడ భారతీయ యోగక్షేమాలకు పాటుపడక- రష్యా క్షేమమే తన క్షేమమని తలంచుతుందనీ, గాంధిగారిని- కాంగ్రెసును భారతీయులకు ప్రబలవిరోధులైన బ్రిటిష్ సామ్రాజ్యవాదులుగూడ అన సాహసించలేని- పరమ నీచపుమాటలన్నారని, దేశనాయకులను దుమ్మెత్తిపోశారని వారిచరిత్రే చెబుతుంది.

గ్రామాలలో ప్రజలు ఐకమత్యంగా, ఒక్కకట్టుగా వుండటంగూడ వారికిగిట్టదు. గ్రామాలలో రౌడీమూకాలను ప్రోగుచేసి, గ్రామ పెత్తందారుల పెత్తనాన్ని కూలగొట్టా లనిగూడ ప్రయత్నించారు.

ఇవన్నీ వట్టిమాటలుకావు కమ్యూనిస్టుపార్టీ సర్క్యులర్లు, లేఖలనుండి సేకరించబడిన యీ క్రింది భాగాలు చదవండి- కమ్యూనిస్టుల జాతీయ విద్రోహము, ప్రజా విద్రోహము మీకే తెలిసివస్తుంది.



### ఆగస్టు విప్లవం: గాంధిజీ

"ఆగస్టు సంఘటనలకు మన జాతీయ నాయకత్వం అనుసరించిన సంకుచిత పాలసీయే కారణం"

"ఆగస్టు తీర్మానంఫలితంగా క్రియా రూపకంగా జరిగినదాని కంతటికీ బాధ్యత తనదిగాదని జాతీయనాయకత్వం తెలిపిందేగాని ఆ తీర్మానంలో కనుపరచిన దృక్పథాన్ని యింకావదలలేదు"

"జాతీయ నాయకత్వం జాతీయవిధ్వంసక పాత్రను ధరించింది"

—జోషీ రిపోర్టునుండి.

"ఈ పదిమిదినెలల (1942 ఆగస్టు మొదలు 1943 ఫిబ్రవరిలో గాంధిజీ నిరశనవ్రతంవరకు)సంఘటనలుసేర్పిన గుణపాఠమును గాంధీ నేటగలిపాడు"

"మిత్రరాజ్య ప్రజలతో భారత ఐక్యతకు పునాదివేయడానికి కావలసిన జాతీ యైక్యత నిర్మించడానికి గాంధీ నాని, నెహ్రూగానీ ఏమీప్రయత్నించలేదు."

### వ్యక్తి సత్యాగ్రహం

"సత్యాగ్రహ కమిటీలలోజేరి కమిటీలకు గాంధిగారి మోసమును వెడుకవలది- ఈ సమయంలో మనపార్టీని బలపరచుకొని విస్తరింప జేసుకోవటం మన పార్టీ సభ్యుల ప్రథమకర్తవ్యం."

సత్యాగ్రహులుగా చేరమని, స్థానిక కాంగ్రెస్ కమిటీలు అడిగితే, కొన్నిముఖ్యసమస్యలు ఇంకా పరిష్కరించవలసినవి వున్నవనియు కొంతకాలం వరకు చేరమనియు చెప్పుచూ పార్టీసభ్యులు కాలయాపన చెయ్యాలి. యెట్లాగైనా సత్యాగ్రహులుగ జైలుకుపోవటం తప్పించుకోవటానికి ప్రయత్నించెయ్యాలి"

"ప్రధాన పోరాటకర్తలను జైళ్లకంపుటలో గాంధీగారు ప్రభుత్వముతో సహకారం చేస్తున్నారా అన్పట్లున్నది."

(ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీ సర్క్యులర్ నె 10)

### గాంధిజీ ప్రాణంపోయినా

గాంధి మరణించినను (1943 ఫిబ్రవరిలో ఆగాఖాన్ భవనం జైలులో ఉపవాసంలో) పార్టీపాలసీలో యేమీమార్పుండదు."

మద్రాసు కమ్యూనిస్టు విద్యార్థికి జోషీ లేఖ.

* * *

### పాకిస్థాన్ నినాదం: నాడు: నేడు:

"జిన్నా మహమ్మదీయ ప్రజాసామాన్యముయొక్క మత విశ్వాసాన్ని భారత స్వాతంత్ర్య పోరాటానికి వ్యతిరేకముగ త్రిప్పటానికి తన పాకిస్థాన్ నినాదాన్ని లేవదీశాడు. అది బ్రిటిష్ సామ్రాజ్యవాదులు, మధ్యప్రాచ్యంలో, సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకముగ నావించే కుట్రలకు చేదోడవుతుంది"

స్వతంత్ర భారత్ 4వ కరపత్రం. ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీ.

### స్వయంనిర్ణయ సూత్రం

"స్వయంనిర్ణయ సూత్రాన్ని అంగీకరించటానికి యిష్టంలేని తత్వసం పెట్టినట్లుగా ఇన్నాళ్లున్నది కాంగ్రెసు"

జోషీ రిపోర్టులో.

### పార్టీ ఆర్థికస్థితి: ఎక్కడిదీడబ్బంతా?

"1941 జనవరిలో 880 రూపాయిలు ఖర్చయితే, 115 రూపాయలు మాత్రమే జమ వచ్చింది." పార్టీ లెటర్ 12, సర్క్యులర్ 34 'పార్టీ సాహిత్యం అమ్మకం'

ఇటువంటి చిరపార్టీ. ఒక్కయేనైనా తిరగితముండే. పూరార ఆఫీసులకు ఆనేకరవంతుల ఆద్దెలిచ్చి, పార్టీసభ్యులకు ఒక్కొక్క జిల్లాలోనే వేలకువేల రూపాయలు జీతాల క్రింద ముట్టజెప్తూన్నది. అందునా ప్రజలందరు యెవగించు 'ప్రజాయుద్ధ కార్యక్రమం' అనుసరించే యీపార్టీస్థితి నిపేదం తొంగిని మరుక్షణానే యింత పైలా పచ్చీసుగా యెట్లు కొగలిగిందంటారు.

దాళ్లవాలా బయటపెట్టాలనుగా, నిజా కొంతలనుండి. మాక్స్ పెల్‌ద్వారా రత్తమును దిన్నారట్టే అని ఆవిషయం ఐచీన్గౌరుల మొట్టమొదటపారిగా 1943 లోనే లోకానికి వెల్లడిచేసింది.

### దేశభక్తి

కార్మికవర్గం జాతీయహద్దులను గుర్తించదు. దానికి కార్మికవర్గ ప్రభుత్వమున్న దేశం (సోవియట్ రష్యా)తప్ప వేరే మాతృదేశంలేదు.

పోలిట్ బ్యూరో.
13 డిసెంబర్ 1941

### బ్రిటన్ మిత్రదేశం

అన్నిదేశాలలోని కమ్యూనిస్టు పార్టీలు హిట్లరు ఫాసిజాన్ని ప్రధాన శత్రువుగాను బ్రిటన్, అమెరికాలు మిత్రులుగాను.......... గుర్తించాలి. మనపార్టీ అంతర్జాతీయత నుంచే యీదృక్పథం, యీకర్తవ్యం ఏర్పడుతోంది. స్థానిక లేక జాతీయపరిస్థితులు దీన్ని మార్చజాలవు.

13 డిసెంబరు 1841.
బ్రా. క. పార్టీయొక్క పి. బి. తీర్మానం.

## పసుపు పెట్టెనే సేవించండి.



'అన్యథా శరణం నాస్తి పసుపు పెట్టెన సేవనం'

